W W W.EPAPER.MAHADAILY.COM


# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-7-2025





## పేద ప్రజల తరపున నిరంతర పోరాటం

పేద ప్రజల తరపున కమ్యూనిజం నిరంతరం పోరాటం చేస్తుందని, కమ్యూనిజనికి అంతం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు అన్నారు.

08



02

## అగాధంగా అశ్వారావుపేట

### తవ్వారు కానీ తాపడం మరిచారు!

పట్టణ అభివృద్ధి పనుల పేరుతో తవ్విన రహదారులను తాపకపోవడం వల్ల అశ్వారావుపేట వాసులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీ, సెంటర్ లైటింగ్ పనులు పూర్తి కాకపోవడంతో, ప్రధాన వీధులు మురుగు నీటి నిల్వలతో మారుమూల గ్రామాల్లా కనిపిస్తున్నాయి. వర్షాకాలం మొదలైన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది.పట్టణంలోని ప్రధాన రహదారులే కాదు, కాలనీల్లోని వీధుల్లోనూ గుంతలు తీవ్రంగా ఉన్నాయి. వాహనదారులు గుంతలు తప్పించుకుంటూ ప్రమాదాల బారిన పడుతున్నారు. నడవాల్సిన పాదచారుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది.



05

## గండం తప్పింది

### తగ్గుముఖం పట్టిన గోదావరి

భద్రాచలం వద్ద గోదావరి 41.30 అడుగుల వరకూ వేగంగా పెరిగి మధ్యాహ్నం నుండి తగ్గుముఖం పట్టడంతో గోదావరి పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మహారాష్ట్రతో పాటు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరదనీరు గోదావరిలో కలుస్తుండటంతో భద్రాద్రి వద్ద రెండు రోజులుగా గోదావరి పెరుగుతుంది. శనివారం ఉదయం 6 గంటలకు 40.40 అడుగులు ఉన్న గోదావరి వేగంగా పెరుగుతూ మధ్యాహ్నం 11 గంటలకు 41.30 అడుగులకు చేరింది. రెండు గంటలు నిలకడగా ప్రవహించి తర్వాత నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది.. కాగా 8,61,662 క్యూసెక్కుల వరదనీరు దిగువకు తరలివెళ్లినట్లు అధికారులు పేర్కొన్నారు.

# అన్నదాతలకు బాసటగా మంత్రి తుమ్మల

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు



- సాగునీరు లేక ఎండుతున్న పంటలు
- సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం
- సీతారామ ప్రాజెక్టు నుంచి నీరు విడుదలకు మంత్రి ఆదేశం
- మంత్రి ఉత్తమ్‌తో మాట్లాడిన మంత్రి తుమ్మల
- రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు
- మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్న రైతులు

ఖమ్మం, మహా

రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమల్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు.

07

FOLLOW: @ANNTELUGU
13-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అగాధంగా అశ్వారావుపేట

## తవ్వారు కానీ తాపడం మరిచారు!

## పట్టణ అభివృద్ధి పేరుతో ప్రజల సహనానికి పరీక్ష

- అభివృద్ధి పేరుతో పట్టణం అస్తవ్యస్తం - ఎవరు అడిగినా సమాధానం శూన్యం!
- గుంతలు, మురుగుతో అశ్వారావుపేట ప్రజలు అగచాట్లు



**అశ్వారావుపేట, మహా:** పట్టణ అభివృద్ధి పనుల పేరుతో తవ్విన రహదారులను తాపకపోవడం వల్ల అశ్వారావుపేట వాసులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీ, సెంటర్ లైటింగ్ పనులు పూర్తి కాకపోవడంతో, ప్రధాన వీధులు మురుగు నీటి నిల్వలతో మారుమూల గ్రామాల్లా కనిపిస్తున్నాయి. వర్షాకాలం మొదలైన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. పట్టణంలోని ప్రధాన రహదారులే కాదు, కాలనీల్లోని వీధుల్లోనూ గుంతలు తీవ్రంగా ఉన్నాయి. వాహనదారులు గుంతలు తప్పించుకుంటూ ప్రమాదాల బారిన పడుతున్నారు. నడవాల్సిన పాదచారుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. భద్రాచలం, జంగారెడ్డిగూడెం, ఖమ్మం రోడ్లు, ముఖ్యంగా రింగ్ రోడ్ ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువైంది.

### ప్రమాదాలకు తెరలేపుతున్న నిర్లక్ష్యం

డ్రెయినేజీ పనుల కోసం ఉపయోగిస్తున్న మిషన్ వాహనాలు ట్రాఫిక్ మధ్యలో ఇష్టారీతిగా తిరుగుతున్నాయి. ఇటీవల నిర్లక్ష్యంగా వెనక్కి వెళ్లిన ఓ మిషన్ బండి ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటన సంచలనం రేపింది. పెద్ద ప్రమాదం తప్పినప్పటికీ, చిన్నపిల్లలు లేదా మహిళలు ఉన్నట్లయితే దాని తీవ్రత మరింత ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### స్పందన లేని అధికారులు

పనులు చేపట్టిన మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖలు ఎక్కడా స్పందించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఇదేనా అభివృద్ధి? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ప్రజల డిమాండ్ - అసౌకర్యం తొలగించండి

వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన రహదారుల వద్ద తవ్వకాలు పునరుద్ధరించి, గుంతలను పూడ్చి రహదారులను గమనయోగ్యంగా అభివృద్ధి చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అభివృద్ధి పనుల పేరుతో ఏడాదిగా సాగుతున్న తవ్వకాలు ముద్దగా మారిన రహదారులు చినుకు పడితే చిత్తడి, ఎండైతే దుమ్ము ఇదేనా అభివృద్ధి? అని ప్రశ్నిస్తున్నారు అశ్వారావుపేట ప్రజలు.











# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

**ఖమ్మం, జులై 12, మహా:** ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయింది అని, ప్రజల్లో వ్యతిరేకత వుంది అని, రాబోయే కాలంలో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం సిపిఎం ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగబోయే రాజకీయ శిక్షణా తరగతులు పార్టీ జిల్లా ఆఫీస్ లో ప్రారంభం అయ్యాయి. ముందుగా పార్టీ జెండాను జిల్లా సీనియర్ నాయకుడు ఏ.సుబ్రహ్మణ్యం కుమార్ ఆవిష్కరణ చేశారు ఈ క్లాసులకి ప్రిన్సిపాల్ గా సీపీఎం పార్టీ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ వ్యవహరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చేముందు స్విసు బ్యాంకులో ఉన్న నల్ల డబ్బులు వెలికి తీసి ప్రజల ఖాతాలలో ఒక్క కుటుంబానికి 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పాడు అంతేకాకుండా నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆయన చెప్పిన ప్రకారం ఇప్పటివరకు 22 కోట్లు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని కానీ ఎక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగాల కేంద్రం నోటిఫికేషన్లో ఒక్కటి కూడా పడలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరుతోటి హామీలు ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోవిఫలం మయ్యాడు. అని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2000 పెన్షన్ను 4000 రూపాయలు పెంచుతానని పెంచలేదు. అని విమర్శించారు కొత్తరేషన్ కార్డు ఇస్తానని అవి కూడా ఇవ్వలేదు. మహిళలకు 2500 రూపాయలు చొప్పున నెలకు ఇస్తానని చెప్పడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, ఐదు లక్షల రూపాయల లోను, ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పడం జరిగింది అని ఇలాంటి ముఖ్యమైన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. అని విమర్శిస్తున్నారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. అనంతరం మధ్యాహ్నం క్లాస్ ను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ బోధించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్ కె. నాగులు మీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, బేగం, భద్రం తదితరులు పాల్గొన్నారు





# బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వినతి






**తిరుమలాయపాలెం, మహా:** 20 గ్రామాలకు పరిపాలన సౌలభ్యం కోసం బచ్చోడు గ్రామం సెంటర్ గా ఉన్నందున బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు శనివారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. గత పది సంవత్సరాల గా నుండి ప్రతిపక్ష నాయకులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ఎంపీలకు, కలెక్టర్లకు, ప్రభుత్వ అధికారులకు ఎన్నో మార్లు బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రం చేయాలని వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఫలితం లేకుండా పోయినది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో కూడా చిన్న మండలాలు, చిన్న జిల్లాలు ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం అందుబాటులో ఉండాలని చేసినారు కానీ బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రం చేయడానికి పాలకులు సవతి తల్లి ప్రేమ చూపిచ్చటం బాధాకరంగా ఉందని అఖిలపక్ష నాయకులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా అసెంబ్లీలో చర్చించి బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని ఈరోజు ఎమ్మెల్యే సాంబశివరావు వినతిపత్రంలో 40 గ్రామాల పరిస్థితి వివరించి 20 గ్రామాలను సెంటర్గా ఉన్న బచ్చోడు గ్రామాల్లో కలిపి మండల కేంద్రం చేయాలని అఖిలపక్ష నాయకులు కోరినారు. ఎమ్మెల్యే సాంబశివరావు గారు స్పందించి తప్పకుండా బచ్చోడు గ్రామం మండలం కోసం స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యమంత్రితో మాట్లాడి మండల అయే విధంగా ఏర్పాటు చేస్తానని సాంబశివరావు అన్నారని అఖిలపక్ష నాయకులు గుర్తు చేశారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో తిమ్మిడి హనుమంతరావు, రేపాకుల శివలింగం, సోమనపల్లి వెంకటేశ్వర్లు, అంగిరేకుల నరసయ్య, గొర్రెపాటి రమేష్, గుజ్జ రామకృష్ణ, బత్తుల రాధాకృష్ణ, దంతాల బాలరాజు, తాటికొండ అనంత చారి, గొర్రెపాటి వీరస్వామి, దీకొండ అరయ్యా, తదితరులు.

# కోతులు,కుక్కలతో ఆందోళన చెందుతున్న ప్రజలు

**ముదిగొండ, మహా:** మండల కేంద్రమైన ముదిగొండలో సంచరిస్తున్న కోతులు,కుక్కలతో ప్రజల బెంబేలెత్తుతున్నారు.ఇండ్లు పరిసరాలతో పాటు,బజార్లు సంచరిస్తున్న వారితోపాటు, పొలాలు,స్కూల్ లకి వెళ్లే వారిని భయపెట్టి దాడి చేసి కాటు వేస్తున్న కోతులు,కుక్కలతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.శనివారం వ్యవసాయ పనులకు పొలానికి వెళుతున్న ఓ వ్యక్తితోపాటు,స్కూల్ కి వెళ్తున్న చిన్నారిని మరో ఇద్దరిని కుక్క, కోతులు కాటు వేయటతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చేయించుకున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు,జిల్లా ఉన్నతాధికారుల స్పందించి కుక్కల,కోతుల భారీ నుండి ప్రజలను కాపాడాలని మండల ప్రజలు కోరారు.



# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడమే లక్ష్యం

## వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల

### ఖమ్మం వైఎస్సార్ నగర్‌లో వన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ అనుదీప్





**ఖమ్మం, జూలై 12, మహా:** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా, డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. ప్రజలకు, వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని, నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్ లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు. రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి: మంత్రి





గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, శనివారం రఘునాథపాలెం మండలం కె.వి. బంజరలో కెవి బంజర నుండి క్రొత్త తండా క్రాస్ రోడ్డు వరకు ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. నిధులు ఒక కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, మనం చేసే పని పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలను ఎంపిక చేసి వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించి సొంత ఇళ్ళు నిర్మాణం చేసే విధంగా అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక

# ఆదాయం సాగుపై దృష్టి సారించాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



- నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు
- నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించాలి
- పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలి
- జిల్లాలో వక్క తోట సాగుకు ప్రయోగాత్మకంగా చర్యలు
- కొణిజెర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**కొణిజర్ల, జూలై -12, మహా:** రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం కొణిజెర్ల మండలం, అంజనాపురం గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఆయిల్ పామ్ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతుల సందేహాలను శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ సౌకర్యం త్వరితగతిన ఏర్పాటు చేయాలని, ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను వివరిస్తూ పంట విస్తీర్ణం పెరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటే సమయంలో తప్పనిసరిగా గుంతలు 2 ఫీట్ల వరకు తవ్వాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ నుంచి నాణ్యమైన మొక్కలను మాత్రమే రైతులకు అందించాలని, నర్సరీలో ఉన్న లోపాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పామాయిల్ మొక్కల నాణ్యతను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. పామాయిల్ ఫ్యాక్టరీ నవంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు. రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఫ్యాక్టరీ త్వరగా ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉపాధి లభించడంతో పాటు ప్రభుత్వానికి, రైతులకు ఆదాయం అధికంగా లభిస్తుందని అన్నారు. సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా సీడ్ ఫ్యాక్టరీ లేదని, మన దగ్గర ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దావోస్ లో ఒప్పందం చేసుకున్నారని, అవసరమైన భూమి రైతులకు ఎటువంటి నష్టం లేకుండా సేకరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మన దగ్గర రెండు, మూడు ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేస్తే మల్టీ నేషనల్ కంపెనీలో పని చేస్తే లభించే ఆదాయం కంటే ఎక్కువ







సంపాదించే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఆధునిక సాంకేతిక వినియోగిస్తూ పామాయిల్ దిగుబడి పెరిగేలా చూడాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వక్క మొక్కలు నాటామని అన్నారు. మన దగ్గర పొలాలలో వక్క తోటలు పండించడానికి ప్రయోగాత్మకంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల కాలంలో లక్షా ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశామని అన్నారు. మే నెలలో కురిసిన వర్షాలతో కొంత మంది రైతులు పంట సాగు ప్రారంభించారని, ప్రస్తుతం వారికి ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు సరఫరా చేసేందుకు నిర్ణయించి నేడు విడుదల చేశామని అన్నారు. రైతులు వరి కు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం తాను వక్క తోట సాగు చేస్తున్నానని, ఈ పంట 60 సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుందని, తన సాగు బాగా జరిగితే మిగిలిన రైతులకు కూడా ఈ పంట విస్తరించేలా ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు జరిగిన పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమం విజ్ఞాన వేదికగా ఉపయోగపడిందని అన్నారు. పామాయిల్ పంట సాగు సంబంధించి చేసే పొరపాట్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి క్లుప్తంగా వీడియోలు తయారు చేసి వాట్సప్, యూట్యూబ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. పామాయిల్ పంటకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని, ప్రస్తుత వానాకాలం సీజన్ లో 7500 ఎకరాలలో పామాయిల్ పంట విస్తరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 4 వేల ఎకరాల్లో పామాయిల్ పంట విస్తీర్ణం చేశామని, మరో 3 వేల ఎకరాల్లో పంట విస్తీర్ణకు హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వారి ఇబ్బందులను మంత్రి ఆదేశాలు మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఆదాయం పెంచే పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, మన దగ్గర ఆదర్శవంతమైన రైతులు ఉన్నారని, మంచి పంటల సాగుకు మనం ముందుంటూ ఇతర ప్రాంతాలకు ఆదర్శవంతంగా ఉండాలని, పామాయిల్ సాగులో రైతులకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.కార్యక్రమంలో లివైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులు నమ్మకంతో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని, చిన్నకారు రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని, రైతులు నష్టపోకుండా చూసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహాయ, సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని, ఇప్పటికే 18 సంవత్సరాలు గడిచిందని, ఫ్యాక్టరీ ప్రారంభం ఇంకా ఆలస్యం చేయవద్దని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ప్రోత్సాహంతో తాను కూడా 25 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ పంట పై అవగాహన కార్యక్రమాలు రెగ్యులర్ గా పెట్టాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో రైతులు పామాయిల్ వైపు ఆసక్తి చూపుతున్నారని, ఆ ప్రాంతానికి నాగార్జున సాగర్, భక్త రాందాసు నుంచి సాగు నీళ్ళు వస్తాయని, సీతారామ ప్రాజెక్టు కూడా లింక్ అవుతుందని పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని, ఇక్కడ పెద్ద ఎత్తున పామ్ ఆయిల్ పంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. పామాయిల్ పంట సాగు సబ్సిడీ విడుదల, డ్రిప్ ఏర్పాటుకు ఎటువంటి లిమిట్ పెట్టకుండా ఉండాలని అన్నారు. 5 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో కూడా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, కొణిజర్ల మండల తహసీల్దార్ అరుణ, విద్యుత శాఖ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్, గోద్రెజ్ అగ్రోవెట్ ప్రతినిధులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి







**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు. వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గ్రామాలలో పంచాయితీ పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు, గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. వెంటనే దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్నాయన్నారు. మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పర్శిక రవి, ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ , జిల్లా సహాయ కార్యదర్శి వాంకుడోత్ మోతిలాల్, తోటకూరి సతీష్ , అటికం శేఖర్, రావూరి ఉపేందర్, జోగకృష్ణ, తాటి రమేష్, కొడెం రవి, మోకాళ్ళ శేఖర్ పాల్గొన్నారు

## మెగా ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

**మహా భద్రాచలం:** ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ఈనెల 14,15 ,16 తేదీలలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెగా ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు మండలాల ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్నవారు, కొత్త సమాచారం జత చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ ఆధార్ క్యాంపులో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేదీ సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ,



మొబైల్ నెంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలతో పాటు ప్రత్యేకంగా ఐదు మరియు 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందని, అలాగే 0-5 వయసు కల పిల్లల ఆధార్లు తల్లిదండ్రుల పేర్లను జత చేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

ఆధార్ క్యాంపులకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, మంచినీటి సౌకర్యం మరియు ఎవరైనా అస్వస్థకు గురి అయితే అత్యవసర చికిత్సలు అందించడానికి మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేశామని, అందుకు నాలుగు మండలాల ప్రజలు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపులకు వచ్చి ఆధార్ కార్డులో ఉన్న సమస్యలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## సుదిమల్ల గురుకుల పాఠశాలలో గిరిజనుల సిత్లా పండుగ సందడి






**టేకులపల్లి - మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం సుదిమల్ల గురుకుల పాఠశాలలో శనివారం స్కూల్ హెచ్ఎం మాధవి ఆధ్వర్యంలో ట్రైబల్ కల్చర్ డే సందర్భంగా గిరిజన బంజారా సాంస్కృతిక సాంప్రదాయ పండుగ సిత్లా (దాటుడు) పండుగను ఘనంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పేరెంట్స్ తో కలిసి ఘనంగా జరుపుకున్నారు గిరిజన బంజారా లు తండాలలో పశుసంపద రోగాల బారిన పడకుండా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామాలలో తమ జీవనాభివృద్ధి మెరుగుపరచాలని సాత్ భవాని ( ఏడవూరు దేవతలు) రాళ్ల రూపంలో పెట్టి వాటిని పూజించే గొప్ప సాంప్రదాయం ఈ దాటుడు పండుగ దీనిని స్కూల్లో చేసుకోవడం ఎంతో గొప్పగా అనిపించిందని పలువురు విద్యార్థుల అన్నారు.

## హలావత్‌ను ఘన సన్మానించిన సమరసత వేదిక



**కూసుమంచి,మహా:** మండల పరిధిలోని కోక్యతండాకు చెందిన శివ గాయత్రి ఆశ్రమం పీఠాధిపతి హలావత్ బలరాం నాయక్ ను సామాజిక సమరసత వేదిక ఘనంగా సత్కరించింది. భద్రాచలంలోని రాఘవ నిలయంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సామాజిక సమరసత వేదిక రాష్ట్రస్థాయి కార్యశాలలో శనివారం నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ లకు చెందిన పూజారులను సమావేశం సన్మానించింది. ఈ సభలో బలరామును సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ జి, ముఖ్య అతిథి ఎర్రవల్లి మోహనరావు, పొట్లూరి విజయసారథి రామారావు మాతంగి రమేష్ లు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## నేడు జర్నలిస్టుల మహాసభను విజయవంతం చేయండి



**ఖమ్మం, మహా:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) యూనియన్ ఖమ్మం నగర మహాసభ ఈ నెల 13న (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరుగుతుందని యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ హాజరవుతారని పేర్కొన్నారు. అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , రాష్ట్ర సమితి సభ్యులు సామినేని మురారీ, యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఇతర జిల్లా నగర నాయకులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, డెస్క్ జర్నలిస్టులు, కెమెరా వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మహాసభలో ఖమ్మం నగరంలో ఉన్న జర్నలిస్ట్ లు పెద్దసంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని నగర నాయకులు విజ్ఞప్తి చేశారు.



# గండం తప్పింది

## తగ్గుముఖం పట్టిన గోదావరి... 41.30 అడుగులకు పెరిగి తగ్గుముఖం

**మహ భద్రాచలం:** భద్రాచలం వద్ద గోదావరి 41.30 అడుగుల వరకూ వేగంగా పెరిగి మధ్యాహ్నం నుండి తగ్గుముఖం పట్టడంతో గోదావరి పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మహారాష్ట్రతో పాటు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరదనీరు గోదావరిలో కలుస్తుండటంతో భద్రాద్రి వద్ద రెండు రోజులుగా గోదావరి పెరుగుతుంది. శనివారం ఉదయం 6 గంటలకు 40.40 అడుగులు ఉన్న గోదావరి వేగంగా పెరుగుతూ మధ్యాహ్నం 11 గంటలకు 41.30 అడుగులకు చేరింది. రెండు గంటలు నిలకడగా ప్రవహించి తర్వాత నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది.. కాగా 8,61,662 క్యూసెక్కుల వరదనీరు దిగువకు తరలివెళ్లినట్లు అధికారులు పేర్కొన్నారు. గోదావరి ప్రస్తుతం శాంతించినా.. గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్త%శీ%గా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ములుగుజిల్లా వెంకటాపురం నుండి చతిస్గడ్ రాష్ట్రానికి వెళ్లడానికి వాజీడు మండలం టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపై వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్తంభించాయు.

## అమరులు కోసం పోరాడిన నిస్వార్ధజీవులు

**కారేపల్లి, మహా :** ప్రజలకోసం ప్రాణాలకు తెగించి పోరాడిన అమరులు నిస్వార్ధ జీవులను వారు ప్రజల గుండెలలో చిరస్దాయిగా నిలుస్తారని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గుగులోత్ తేజానాయక్ అన్నారు. ఈనెల 16న నిర్వహించనున్న అమరుల స్మారక సభలు, స్ధూపాల అవిష్కరణ కార్యక్రమాలపై శనివారం కారేపల్లి మండలం పోలంపల్లి, నాగయ్యగుంపు, పేరుపల్లి, జమాళ్లపల్లి, మల్లన్నగూడెం, గుంపెళ్లగూడెం, మాధారం, గోవింద్‌తండా, టేకులగూడెం, గాదెపాడు మాణిక్యారం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. స్మారక సభల వాల్ పోస్టర్లను అవిష్కరించారు. ఈసందర్భంగా గుగులోత్ తేజానాయక్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్, ఎల్లన్న, గండి యాదన్న లు ప్రజాపోరాటాల ద్వారా పేదల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. పోలీసు నిర్బంధాలు, జైలు జీవితం, రౌడీ మూకల దాడులు ఎదుర్కొంటూ కష్టాలు, కన్నీళ్లు, కడగండ్లను భరించి ప్రజాభివఅద్ధి కోసం సాయుధ మార్గాన్ని ఎంచుకొని పీడిత ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. నోరులేని ఆదివాసీలు, దళితులు ఇతర పేద వర్గాలు దోపిడికి గురవుతుంటే వారికి ప్రశ్నించడం నేర్పించారని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరుల సాక్షిగా సీతారామ ప్రాజెక్టు నీళ్లు దక్కించుకోవటానికి ఏజన్సీ ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. ఈనెల 16 న అమరుల స్మారక స్ధూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సంయుక్త మండల కార్యదర్శి ధారావత్ సక్రునాయక్, నాయకులు హరిదాస్. గుగులోతు లక్ష్మణ్, పూలకాని సత్తిరెడ్డి,తాటి పాపారావు, కురసం వెంకటేశ్వర్లు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ స్థంభంను డీకొట్టిన కారు



**నేలకొండపల్లి, మహా:** కారు అదుపు తప్పి విద్యుత్ స్థంభం ను డీకొట్టింది. తీగలు తెగి పడటం తో స్థానికులు పరుగులు తీశారు...ఈ ప్రమాదంలో చిన్నారితో పాటు ముగ్గురు కు తీవ్ర గాయాలై య్యాయి. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంద్రాజుపల్లి కి చెందిన పానుగోతు ఉపేందర్ కూసుమంచి మండలం లోని గట్టుసింగారం నుంచి కారులో శనివారం ఇంటికి వస్తున్నారు. మండలం లోని రాజేశ్వరపురం వద్దకు రాగానే... ఎదురుగా గేదె వస్తుండటంతో కారు ను తప్పించే క్రమంలో విద్యుత్ స్థంభం ను ఢీకొట్టాడు. దీంతో స్థంభం.విరిగింది. విద్యుత్ తీగలు తెగి పడటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తీగలు తగులుతాయని స్థానికులు పరుగులు పెట్టారు. ఈ ప్రమాదంలో పానుగోతు ఉపేందర్, మురళీనాయక్ లతో పాట జయం త్కుమార్ (7) అనే చిన్నారి కి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ప్రమాదం జరిగిన ప్రదేశంలో సాగర్ ప్రధాన కాలువ ఉంది...ెంప్పపాటు లో పెను ప్రమాదం తప్పింది..అదే మాదిరిగా విద్యుత్ తీగలు తెగి పడటం తో స్థానికులకు ఎలాంటి అపాయం జరగకపోవటంతో ఊపిరిపీల్చుకున్నారు.

## తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ




**తిరుమలాయపాలెం, జులై 12, మహా:** తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా%ఱ%ఆర్డర్ ప్రసాదరావు అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. శనివారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5%ం% అమలు, హెచ్ఆర్ఎంఎస్, సీసీటీఎన్ఎస్, జనరల్ డైరీ రికార్డులు, హిస్టరీ షీట్స్, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్, పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. అదేవిధంగా అక్రమ రవాణా కట్టడికి విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కు డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.

## సీతారాంపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం సీతారాంపురంలో యూత్ ఐకాన్స్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శరక్ మాక్స్‌విజన్ సూపర్‌స్పెషలాటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 200 వరకు కంటి పరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు గుండమళ్ళ కార్తిక్‌కుమార్ తెలిపారు. పరీక్షలు నిర్వహించిన వారికి ఆవసరమైన మందులను పంపిణి చేశారు. శస్త్ర చికిత్స అవరసమైన వారికి వైద్యులు రిఫర్ చేశారు. ఈసందర్బంగా యూత్ ఐకాన్స్ సభ్యులు మాట్లాడుతూ నాణ్యమైన వైద్యాన్ని ప్రజల వద్దకు తీసుకరావటం, స్వచ్ఛంధ కార్యక్రమాలతో ప్రజలకు అండగా ఉండనున్నట్లు తెలిపారు. వైద్యశిబిరంను నిర్వహించటం పట్ల గ్రామస్తులు యువకులను అభినందించారు. ఈకార్యక్రమంలో గుండమల్ల కార్తీక్ కుమార్, మర్పకట్ల నాగేశ్వరరావు, కొలికపొంగు సాయి, జోగ వెంకటేష్, జోగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సురేందర్ మనియార్ వివాహవార్షికోత్సవం



**కారేపల్లి, మహా :** కారేపల్లికి చెందిన వాణిజ్య వ్యాపార వేత్త ఖమ్మం జిల్లా కాంగ్రెస్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ వివాహ వార్షికోత్సవం ను శనివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి సురేందర్‌మనియార్-వందన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. తమ పట్ల అభిమానం చూపిన అభిమానులకు సురేందర్‌మనియార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రామ్మూర్తి నాయక్, మేదరి వీరప్రతాఫ్(టోనీ), తాజుద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ పొలగని శ్రీనివాస్, నాయకులు హనీఫ్, మజీద్ పాషా, అదెర్ల రాములు, తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు




# అన్నదాతలకు బాసటగా మంత్రి తుమ్మల

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు
- సాగునీరు లేక ఎండుతున్న పంటలు
- సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం
- సీతారామ ప్రాజెక్టు నుంచి నీటి విడుదలకు మంత్రి ఆదేశం
- మంత్రి ఉత్తమ్ తో మాట్లాడిన మంత్రి తుమ్మల
- రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు
- మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్న రైతులు



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 12 (మహా): రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమళ్ళు, పొలాలు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు.

## రైతుల మరియు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో....

జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్లు, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతాంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

## పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి వర్షాధారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి, నారుమళ్లు పోసి వర్షాలు, సాగర జలాల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలువునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు.

## వచ్చే సీజన్ నాటికి...

వచ్చే సీజన్ నాటికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, ఖమ్మం జిల్లాలోని వైరా , సత్తుపల్లి నియోజకవర్గాలలో సుమారు 1 లక్షా 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ కు భూ సేకరణ (లాండ్ ఎక్విజిషన్) కు నిధులు సమకూరుస్తామని పనులు మొదలు పెట్టుకోవాలని, సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారని, దీంతో ఈ ప్రక్రియ అమలు చేయడం కోసం ఉభయ జిల్లా కలెక్టర్లతో పాటు, ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేసామని తుమ్మల తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 నియోజకవర్గాలు కొత్తగూడెం, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందు లలో ప్రతీ నియోజకవర్గంలో 25 వేల ఎకరాల నుండి 50 వేల ఎకరాల వరకు సాగునీటి లభ్యత ఉంటుందని, దీంతో వచ్చే సీజన్ నాటికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలంగా ఉంటుందని మంత్రి తుమ్మల తెలిపారు.

## జిల్లా సస్యశ్యామలమే తుమ్మల లక్ష్యం...

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంథించేలా చొరవ చూపారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ పి డీసీఎల్ ఎస్సీ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# హద్దులు తేలక... పంచాయతీ



**నేలకొండపల్లి, జూలై 12 మహా:** మట్టి తొలకం పై రెండు వర్గాలు బలప్రదర్శ కు తలపడ్డాయి. ఆ భూమి మాదంటే మాదని... ఇరువర్గాల వారు ఘర్షణ కు దిగారు. వివాదం తారా స్థాయికి చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని ఇరు వర్గాల వారిని స్టేషన్ కు తీసుకెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం శివారు లో ఉన్న గుట్ట (కోరటేన్) వద్ద గత మూడు రోజుల నుంచి మట్టి ని జెసీబీల ద్వారా తరలిస్తున్నారు. శనివారం మట్టి తొలే భూమి తమదని.. కాదు తమదని ఇరువురు రైతులు ఘర్షణ కు దిగారు. మట్టి తరలింపు ను ఓ వర్గం అడ్డుకున్నారు. రెండు వర్గాల కు చెందిన వారు గుట్ట మట్టి వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆరుపులు, కేకల నడుమ వివాదం తారా స్థాయి కి చేరింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని ఇరువర్గాల తో చర్చించి... వారి వద్ద ఉన్న డాక్యూమెంట్స్ తీసుకుని స్టేషన్ కు రావాలని సూచించారు. ఈ మేరకు ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇరువురి వాదనలు వినిపించారు. మట్టి తొలే భూమి హద్దులు తేలే వరకు ఎవరూ తొలకాలు చేపట్టవద్దని అధికారులు సూచించారు. ఈ వివాదంకు ప్రధాన కారణం మైనింగ్ అధికారులు...మట్టి తొలకాలకు ఎలాంటి అనుమతులు లేనప్పుడు తొలకాలను ఎలా అవకాశం ఇచ్చారు. దీంతో ఇరువర్గాల మధ్య చిచ్చు పెట్టారు. కాగా ఇది ఇలా ఉండగా...పెద్ద మొత్తంలో మట్టి ని తరలిస్తుండటంతో స్థానికులు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మైనింగ్ అధికారుల తీరు పై పలు విమర్శలు వినవస్తున్నాయి. కొరటేన్ గుట్ట మట్టి తొలకాల పై మైనింగ్ ఏడీ ని వివరణ కోరగా...ఎవరికి ఎలాంటి అనమతులు ఇవ్వలేదని...విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని గుట్ట మట్టి వ్యవహారం పై స్పందించకుంటే ఉద్రికత్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని తెలుస్తుంది.

# ఇందిరమ్మ ఇండ్లు రాని వారు అధైర్య పడవద్దు

**కామేపల్లి, మహా:** గ్రామాలలో ఇందిరమ్మ గృహాలు రానివారు అధైర్యపడవద్దని ఈ సంక్షేమ పథకం నిరంతర ప్రక్రియ అని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందెలా చూస్తుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్యలు అన్నారు శనివారం మండల పరిధిలోని కామేపల్లి కెప్టెన్ బంజర, మద్దులపల్లి, ముచ్చర్ల గ్రామాలలో ఇందిరమ్మ గృహనిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాలలో ప్రథమ విడుత కొంతమందికి గృహాలు రావడం వల్ల రానివారు మనోవేదన చెందుతున్నారని వారు ధైర్యంగా ఉండాలని సూచించారు, ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నాయకత్వాన ప్రతి పేదవాడు చిరునవ్వుతో బ్రతకాలని లక్ష్యంతో పాలన ముందుకు సాగుతుందని సూచించారు, దేశ చరిత్రలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలకై కంకణం కట్టుకున్న ధైర్య సాహస ముఖ్యమంత్రిఅని గుర్తు చేశారు, సంక్షేమ పథకాల అమల్లో ఇప్పటికీ ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకొని ముందుకు సాగుతూ జరగబోవు స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కడతారని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సురేందర్ మనియార్ వివాహవార్షికోత్సవం



**కారేపల్లి, మహా :** కారేపల్లికి చెందిన వాణిజ్య వ్యాపార వేత్త ఖమ్మం జిల్లా కాంగ్రెస్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ వివాహ వార్షికోత్సవం ను శనివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి సురేందర్మనియార్%-%వందన దంపతులకు కారేపల్లి సీనియర్ జర్నలిస్టు దమ్మాలపాటి కృష్ణ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బాదావత్ రాము నాయక్, కోశాధికారి పాలిక శీను శుభాకాంక్షలు తెలిపారు. తమ పట్ల అభిమానం చూపిన అభిమానులకు సురేందర్ మనియార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), తాజుద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ పొలగని శ్రీనివాస్, నాయకులు హనీఫ్, మజీద్ పాషా, అదెర్ల రాములు, తోగర శ్రీను, జర్నలిస్టులు, గుగులోతు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజల తరఫున నిరంతర పోరాటం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు

**తిరుమలాయపాలెం,మహా:** పేద ప్రజల తరపున కమ్యూనిజం నిరంతరం పోరాటం చేస్తుందని, కమ్యూనిజనికి అంతం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు అన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్లోని కాన్ పూర్ లో 1924లో పురుడు పోసుకున్న కమ్యూనిజం వంద సంవత్సరాలు గడుస్తున్న సజీవంగా పేద ప్రజల తరపున పోరాడుతూ పాలకు ప్రభుత్వాలను కనువిప్పు కలిగిస్తూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో జరిగిన సిపిఐ పార్టీ తిరుమలాయపాలెం మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మొదట పార్టీ జెండాను ఆవిష్కరించి సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు సాయుధ తెలంగాణ పోరాట యోధులు చావా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం జరిగిన మండల మహాసభలో సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దంతాల బాలరాజు అధ్యక్షతనలో ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని కమ్యూనిజానికి అంతం లేదని ప్రపంచ దేశాల్లో వందల సంవత్సరాలు సజీవంగా ఉన్న పార్టీ కమ్యూనిజం అని కమ్యూనిజం భావాలు కలిగిన వ్యక్తి తుది శ్వాస వరకు కమ్యూనిజం కోసం పోరాడుతాడని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ప్రశ్నించే గొంతుక కమ్యూనిజం అని ఆయన తెలిపారు. బూర్జవ పార్టీలు ఎంత తొందరగా పుట్టుకొస్తాయో అంతే విధంగా అంతరించిపోతాయని భారత దేశంలో ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చిన అన్ని పార్టీలు అంతరించి పోయిన నిలకడగా ఉంది కమ్యూనిజం అని అన్నారు. ఈ ప్రాంతంలో కొక్కిరేణి గ్రామానికి చెందిన చావా వెంకటేశ్వరరావు సాయుధ తెలంగాణ పోరాటంలో వీరోచితంగా పోరాడి పేద ప్రజల పక్షాన నిలబడి దొరలాధీనంలో ఉన్న వందల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత ఆయనకు ఉంటుందని పేద ప్రజల ఆశయ సాధన కోసం ఆయన ఎంతో కృషి చేశారని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆయన ఎంతో పోరాడి దున్నేవాడికి భూమి కావాలని పోరాడి తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడారు అని ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తిరుమలాయపాలెం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీ 30 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శిగా చీమ రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్య మహమ్మద్ మౌలానా, జిల్లా కమిటీ సమితి సభ్యులు దండి సురేష్, పగిళ్ల వీరభద్రం, దంతాల బాలరాజు, బత్తుల రాధాకృష్ణ, చావా వెంకట్రావు, సోమనపల్లి కమలమ్మ, చీమ రామకృష్ణ, మల్లేపల్లి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ విధించవద్దు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 12 (మహా):** సింగరేణి సివిల్ జిఎం కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అనంతరం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అఖిల భారత కార్మిక సంఘాలు నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్ తో సమ్మెలోకి దిగిన దేశవ్యాప్త కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కూడా ఈ సమ్మెలో పాల్గొని తమ నిరసనను స్వచ్ఛందంగా తెలియజేశారనీ, చట్టబద్ధంగా సింగరేణి యాజమాన్యానికి సంబంధిత అధికారులకు 14 రోజుల ముందు సమ్మె నోటీసులు అందజేయడం జరిగిందని వారన్నారు. అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా జులై 9న జరిగిన సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల కు జీతం చెల్లించకుండా ఒక్కరోజు జీతాన్ని కట్ చేసి కాంట్రాక్టర్లు ఇబ్బందుల పాలు చేసే అవకాశం ఉందని వారన్నారు. సింగరేణి యాజమాన్యం రూల్స్ ప్రకారం లేబర్ చట్టం ప్రకారం నో వర్క్ నో పే పద్ధతిని పాటించి చట్టబద్ధమైన సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ఆరోజు కూడా జీతం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు . ఈ సందర్భంగా కొత్తగూడెం సివిల్ జిఎం కార్యాలయంలో సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.